★ చేయి జారిన లక్ష్మి ★

"తిరునగర్"

లక్ష్మణరావు దగ్గర్నించి వుత్తరం వచ్చిందంటేనే అనుకున్నాడు, ఏదో విశేషముందని. దాంతోపాటు శుభలేఖ గూడా వుందిట. కృష్ణమూర్తి మరింత ఆశ్చర్యపడ్డాడు. బజారునుంచి వచ్చి ఇంట్లో కాలు పెట్టగానే చెల్లెలు ఎదురుగుండా వచ్చి "నీకు లక్ష్మణరావు దగ్గర్నించి వుత్తరం-శుభలేక వచ్చాయిరా అన్నాయ్" అని చెప్పి లోనికివెళ్ళి తెచ్చిచ్చింది - ఓ కవరు, ఓ బుక్‌పోస్టు కవరు. ఒకటి శుభలేఖని తెలుస్తూనేవుంది. కవరు చింపి ఉత్తరం బయటికితీసి చదివాడు.

కృష్ణమూర్తికి—

ప్రియ మిత్రుడు వ్రాయునది ఏమనగా— ఎంతకాలంనుంచో కలలు కంటున్న ఆదర్శాలు ఈనాటికి నెరవేరుతున్నాయి. దానికంతటికీ నిన్నభినందిస్తున్నాను. వివాహానికి నువ్వు తప్పకుండా రావాలి నువ్వు రాకపోయావంటే ఇక ఇంతటితో మన స్నేహం సరి. తెలుసుగా! ఎన్ని పనులున్నా నువ్వుమాత్రం తప్పించుకోడానికి వీల్లేదు. కుటుంబ సమేతంగా వస్తే ఇంకా మంచిది. ఈమాట మర్చిపోవుగా!? వుంటాను. ఇట్లు, నీ ప్రియమిత్రుడు, లక్ష్మణరావు—

ఇంతకూ పెళ్లెవరిది? శుభలేఖ తీశాడు. పెళ్లి లక్ష్మణరావుదేనట! శుభలేక, ఉత్తరం వేరువేరుగా వేయడంలో వుద్దేశ్యమేమిటి? అని ఆలోచించాడు. అసలు కృష్ణమూర్తికి ఈ వార్త అసత్యమని తోచింది. అతనికింత త్వరలో పెళ్లవటానికి వీల్లేదే! అసలు లక్ష్మణరావూ, కృష్ణమూర్తీ కలిసి నాలుగు సంవత్సరాలు ఒకే ఊళ్ళో ఒకే గదిలో ఉంటూ చదివారు. శుభలేఖ వచ్చినప్పుడు కృష్ణమూర్తి అంతగా సందిగ్ధావస్థలోపడి, అసలు ఈవార్త నిజమా, అబద్ధమా అని ఆలోచించడానికి కారణం, లక్ష్మణరావుతో ఓ వ్యవహారంలో తగుల్కొని సతమతమయ్యాడు. ఇంతలో బి. ఏ ఫైనలియరు అయిపోయి లక్ష్మణరావు వాళ్ళవూరెళ్ళాడు. ఆ రోజు కృష్ణమూర్తి లక్ష్మణరావును రైలెక్కించి "అబ్బ! వదిలిందిరా బాబూ జిడ్డు వ్యవహారం" అని గుండె సర్దుకున్నాడు గూడా!

ఓరోజు రూమ్‌లో ఖులాసాగా కబుర్లు చెప్పుకొంటూ "బాగా డబ్బుగల సంబంధం చేసుకోవాలోయ్ మా నాన్న నాకోసం ఎంత డబ్బు ఖర్చు చేస్తున్నాడు! మా కుటుంబం చాలా పెద్దది. ఏదన్నా అదృష్టం కలిసివస్తే బావుండును" అన్నాడు లక్ష్మణరావు.

"బాగానే వుంటుంది గానీ దొరకదోయి నాయనా! అందరికీ వుంది - పెద్ద నీ ఒక్కడికేనా ఏం డబ్బుగల సంబంధం వస్తే బావుంటేది" అన్నాడు కృష్ణమూర్తి మాట వచ్చింది గనక.

"కాదు కాదు. పిల్ల ఎలా వున్నా నాకేమీ పర్వాలేదు. కట్నంమాత్రం ఎక్కువిస్తే చాలు. పిల్లలో ఏ లోపాలున్నా సరిపెట్టుగుంటాను. అందరికీ అలా సమ్మతం అవుతుందంటావా?" అన్నాడు లక్ష్మణరావు.

"పోవోయ్, అన్నీ కబుర్లు. డబ్బుకోసం నీవు ఆత్మని అమ్ముకుంటావా ఏం?" అన్నాడు కృష్ణమూర్తి, ఏ నవల్లో భావాన్నో పట్టుకుని.

"ఆత్మని అమ్ముకోవడమేమిటోయ్ పిచ్చివాడా! డబ్బు లేంగే జీవితం ఎందుకసలు? అది వుంటే ఎన్ని లోపాలైనా సర్దుకుపోవచ్చు!"

కృష్ణమూర్తి స్నేహితుడి మాటలు అంత తేలిగ్గా నమ్మలేదు ఇప్పుడిప్పుడే అతనికి ఒకొక్క విషయంమీద ఒకవిధంగా నిర్దిష్టమైన భావాలు ఏర్పడుతున్నాయి మిత్రుణ్ణి పరీక్ష చెయ్యడానికి పూనుకొని అందుకు ఓ అభూతకల్పన చేశాడు "పిల్ల ఎంత అందంగా లేకపోయినా డౌరీ ఎక్కువిస్తే చేసుకుంటా వన్నమాట!" అన్నాడు కృష్ణమూర్తి.

"ఓ! నే నామెతో సరిపెట్టుకోగల్ను" హామీ ఇచ్చాడు లక్ష్మణరావు.

"అయితే బెజవాడలో ఓ సంబంధం వుంది ఆ అమ్మాయికి ఓ కాలు ఔటు - కన్ను మెల్ల - చేయి వంకరపోయింది - పై పెదవి తోసేసుకుని పళ్లు బయటికి పొడుచుకొచ్చాయి; కాని తండ్రి మంచి ఆస్తిపరుడు. ఒక్కతే కూతురు. యాభై ఎకరాల పొలం - చాలా డబ్బు నిల్వవుంది. కాని వాళ్లు దీదేశం గాదు. ఉత్తరహిందూస్థానం. వాళ్లకక్కడా భూములున్నాయిట. బెజవాడలో వాళ్లకో మేడ వుంది. అప్పుడప్పుడు వచ్చిపోతూ వుంటారు. మా మేనమామకూ ఆయనకూ స్నేహం. మొన్న నేను వెళ్లినప్పుడు అక్కడే వున్నారు వాళ్ళు. మా మామయ్యకు వుత్తరం వ్రాయమంటావా?" అన్నాడు కథ అల్లి.

లక్ష్మణరావు అంతా చెవులు నిక్కించి విని "నిజంగానేనా?" అని కొంచెం సేపు దీర్ఘంగా ఆలోచించాడు.

"నే చెప్పలేదుటోయ్. డబ్బుకోసం నీ శరీరాన్ని అమ్ముకోలేవు" అన్నాడు విజయం తనదేనన్నట్టు గర్వంగా కృష్ణమూర్తి.

"కాదోయ్" అడ్డుపడ్డాడు లక్ష్మణరావు. "మా మాష్టార్ని కలుసుకొని అడిగి చెపుతాను" అన్నాడు కృష్ణమూర్తి అప్పటికే తన విజయాన్ని స్థిరీకరించుకున్నాడు. తరవాతవాళ్లిద్దరిమధ్యా సంభాషణేమీ నడవ

★ కోరిన వరుడు ★

కూర్చోక!' అని నేనెంత చాకచాక్యంగా బతిమిలాడినా, 'బాగుంది! నేను చదివిన పుస్తకాలూ, విన్న రేడియో ప్రసంగాలూ వృధాపోవడమా! వంట అంటే ఏమో తెలియని ఈ వెధవలందరూ ఇష్టమొచ్చినట్లు అర్థంపర్థం లేకుండా చేసే వంటలన్నీ తిని ఒళ్ళు "పాడు" చేసుకుంటారా?' అని నిర్దాక్షిణ్యంగా తిరస్కరించి తాను వండడం మొదలుపెట్టింది.

"ఇలా చూడు రామం! నీవు పెళ్ళిచేసుకునేటట్లయితే - చేసుకోకుండా వుండడం ఉత్తమమూ, పూర్వజన్మ సుకృతమూ అనుకో—అయినా చేసుకుంటే - ఈ 'హోం సైన్సు' బి. ఎస్‌సీ. లున్నారు చూశావూ, ఆ కుమారీమణులవైపు పోకుసుమా! వేరే హిస్టరీ—బోటనీ, లిటరేచర్—దేన్నయినా చేసుకో. కానీ ఈ 'హోం సైన్సు' ప్రదేశాల్లుమాత్రం బహు అపాయకరములని గుర్తుంచుకో" అని స్వానుభవమున నేర్చిన సందేశాన్ని చాటాడు చంద్రశేఖరం ఆరోజు రాత్రి! ★

లేదు. కృష్ణమూర్తి ఆ విషయాన్ని గురించి ఆలోచించడమే మానేశాడు ఇద్దరు మిత్రులూ మేనులు వాల్చారు. కృష్ణమూర్తి అర్ధరాత్రప్పుడు గాబోలు మెలకువవచ్చి లేచాడు. చూస్తే లక్ష్మణరావు ఇంటి పైకప్పువంక చూస్తూ వెల్లకిలా పండుకొని దీర్ఘంగా ఆలోచిస్తున్నాడు. కృష్ణమూర్తి అతన్ని చూచి నవ్వుకున్నాడు.

రెండోరోజు రాత్రి లక్ష్మణరావు రూమ్‌కి ఆలస్యంగా వచ్చాడు. రాగానే "మా మాష్టారుతో చెప్పానోయ్! ఆయనా ఒప్పుకొన్నారు. కాస్త ఉత్తరం రాసెయ్ మీ మావయ్యకి, వివరాలు తెలియ జెయ్యమని, లేకపోతే మనిద్దరం ఓసారి వెళ్ళివద్దామా ఏఁ?" అన్నాడు.

కొంప మునిగిందనుకున్నాడు కృష్ణమూర్తి. కాని అభావం బయటికి కనపడనిస్తే లక్ష్మణరావు ఏమాతాడు? "ఆఁ! ఎందుకులేవోయ్! మా మావయ్యకి కాకితో కబురు పంపితే చాలు. అన్నీ క్షణంలో తెలియజెయ్యడూ?" అన్నాడు. దీని పరిణామం ఎలా వుంటుందో క్రిష్ణమూర్తి ప్రస్తుతానికి వూహించలేకపోయాడు.

లక్ష్మణరావుకి ఓ మాష్టారున్నారు. ఆయన పిలవడానికి మాత్రమే మాష్టారు. ఆయనను చూస్తే కృష్ణమూర్తికి గిరీశం గుర్తుకొస్తాడు. లక్ష్మణరావు - మాష్టారుల జంట చూస్తే గిరీశం పంతులూ - అగ్నిహోత్రావధానిగారి సుపుత్రుడూ గుర్తుకొస్తారు. ఒక్కొక్కప్పుడు "గురజాడవారు మీ ఇద్దర్నీ చూసే "కన్యాశుల్కం రాశారోయ్" అంటూ వుంటాడు లక్ష్మణరావుని. అటువంటి మాష్టారితో లక్ష్మణరావు తనుచేసిన అభూతకల్పన నిజంగా నమ్మి చెప్పేశాడు. ఆ అపరగిరీశంగారి విషయం తనకి బాగా తెలుసు. ఆయననోట్లో మాట దాగదు. ఏమిటోయ్ భగవంతుడా ఇలా వచ్చిపడింది. ఆరాత్రి వెధవది అలా కట్టుకథ చెప్పకపోయినా పోయేది. లక్ష్మణరావు ఇంతచేస్తాడు అనుకోలేదు. సరే! గతజలసేతుబంధనం ఎందుకు? ఎలాగో దీన్ని తప్పించుకొనే ఉపాయం చూడాలి" అని ఆలోచించాడు కృష్ణమూర్తి. నిజాన్ని ఇప్పుడు చెప్పితే తనని పీక్కుతినేస్తారు ఆ గిరీశం, వెంకటేశం కలిసి. అందుకని లక్ష్మణరావుతో.

"అలాగే ఉత్తరం రాస్తాలేవోయ్" అన్నాడు.

"ఇవ్వాళకాదు. రేపు రాసేస్తావుగా?"

"ఁ"

రాత్రి మళ్ళా లక్ష్మణరావు ఎంక్వయిరీ: "ఉత్తరం రాశావా?"

"ఆ" ఢంకామీద దెబ్బకొట్టినట్లు కృష్ణమూర్తి సమాధానం!! లక్ష్మణరావు మెదలకుండా అంతటితో వూరుకోలేదు" పిల్ల గురించి నీకు తెలిసింది చెప్పు ఇంకోసారి?" పరీక్షల ప్రశ్నాపత్రాల్లో ఇచ్చే ప్రశ్నకు మల్లే అడిగాడు.

కృష్ణమూర్తిమాత్రం తక్కువవాడేమీ కాదు అమ్మాయికి ఎన్ని లోపాలుంటే అందవికారంగావుంటుందో అన్నిలోపాలూ ఆరోపించాడు. లక్ష్మణరావు ఇది వినైనా తన వుద్దేశాన్ని మార్చుకోవచ్చని కృష్ణమూర్తి ఆశ.

లక్ష్మణరావు చచ్చినా ఆ పని చెయ్యడూ అన్ని లోపాలుంటే మరీ మంచిది. మంచి సంస్కారం వుండివుంటుంది. మనకున్న సంస్కారాన్ని ఉపయోగించి మనమంటే ఆమెకు పడి చచ్చిపోయేటంతటి ప్రేమ కలిగించచ్చు!" అని సమర్థించుకున్నాడు.

"ఉత్తరానికి రిప్లై వచ్చిందటోయ్" ఈ

(-వ పేజీ చూడండి)

TP 7440

మీకు తప్పక
ఆరోగ్యము, రుచి,
గల ఆహారం,

విటమిన్ "డి" గల

పకావ్

తో లభింపగలదు.

కొత్తగా అభివృద్ధి పర్చబడిన "పకావ్" అద్భుతమైన ఘనస్థితిలోనున్నటువంటి పదార్థమే కాకుండా - యిప్పుడు చపాతీలు లేక రొట్టెలపైన రాయుటకు ఎంతో సులువుగా ఉంటుంది ప్రభుత్వనిర్ణీతప్రమాణములకు పూర్ణ అనుగుణంగా ఉన్నది. అందుచేత మీకు మంచి ఫలితములు రాగలవని మీకు తెలియును.

రుచికరమైన భక్ష్యములకై నేడే
ఒక టిన్ను పకావ్ కొనుడు.

టాటా ఆయిల్ మిల్సు
కంపెని లిమిటెడ్.

టాటావారి
తయారు.

★ చేయిజారిన లక్ష్మి ★

(27-వ పేజీ తరువాయి)

ప్రశ్న రోజూ అడుగుతూనే వున్నాడు లక్ష్మణరావు

ఎక్కడి రిప్లై? అసలు ఉత్తరమంటూ ఉంటేగా!

"లేదోయ్! ఇవ్వాళో రేపో రావాలి?" ఇది ప్రతినిత్యం కృష్ణమూర్తి జవాబు. నెల గడిచింది.

"ఇంకో ఉత్తరం వ్రాయి" లక్ష్మణరావు అర్థించాడు ఓ రోజుని.

"అలాగేనోయ్. ఆయన వ్యాపారం విషయంలో ఏ వూరన్నా వెళ్లివుంటారు. వూళ్లో లేరు కాబోలు ఇంతాలస్యం అయింది. ఇంకో వుత్తరం రాస్తాను" ధీమాగానే సమాధానమిచ్చాడు కృష్ణమూర్తి.

ఓరోజు గిరీశంగారు పట్టుకున్నారు. "ఏమండీ! ఆ సంబంధం విషయం తేల్చుకోద్దాం. ఓసారి మనం ముగ్గురం వెళదామా అక్కడికి?" అన్నాడు కృష్ణమూర్తితో.

కృష్ణమూర్తికి పచ్చి వెలక్కాయ గొంతు కడ్డంగా పడ్డంత పనైంది "ఆఁ! అబ్బే అవసరం లేదండి. ఆయన వూళ్లోవుంటే ఇంత కాలం వూరుకో నేవాడేగాదు. ఆయన పొరుగూరు వెళ్ళివుంటాడు. మనం వెళ్లినా ఆయన లేకపోతే అనవసరమేగా?" అన్నాడు. అంతటితో గిరీశం ఏమీ మాట్లాళ్లేదు.

ఇది కృష్ణమూర్తి ప్రాణానికి దినదిన గండంగా వుంది. లక్ష్మణరావు ఈ విషయాన్ని తండ్రికి తెలియపరిచాడు ఉత్తరం ద్వారా. ఉన్న కొద్ది వ్యవహారం ముదురు పాకంలో పడుతోంది. లక్ష్మణరావు తండ్రి తక్షణం దిగివచ్చాడు. కృష్ణమూర్తి గడ్డం పట్టుకొని "నాయనా మావాణ్ణి నీటముంచినా పాలముంచినా నీవే! ఏదో సంబంధం వుందన్నావుట. అదేమిటో కాస్త చూడు బాబూ!" అన్నాడు.

కృష్ణమూర్తి ఇక ఎంత నాటకమైనా ఆడడానికే నిశ్చయించుకున్నాడు. ఇప్పుడు తను ఇదంతా అబద్ధమని చెప్పినా ఎవ్వరూ విశ్వసించరు గూడా! కృష్ణమూర్తికి ఇదంతా ఓ నవ్వులాటగానూ - భయంకరంగాకూడా వుంది. లక్ష్మణరావు తన మాటలు నమ్మడంలో అర్థం వుందిగాని - అతని తండ్రి తనంత కట్టివాణ్ణి నమ్మడంలో అర్థం లేదనిపించింది. వెళ్లిపోయేప్పుడు "త్వరగా అదేదో తేల్చుకొంటే వచ్చే మాఘమాసంలోనే లగ్నాలున్నాయట. నీపేరు చెప్పుకుంటాం' నీకూ తెలుసుగా మా సంసారం ఎంత పెద్దదో. మావాడూ ఇష్ట పడుతున్నాడుగా? ఇంకేమీ అభ్యంతరం లేదనిగూడా వారికి తెలియపర్చు" అన్నాడాయన.

"అలాగే నండి! ఇప్పటికే రెండుత్తరాలు వేశాం! కొద్దిరోజుల్లో ఆ విషయం తేల్చుకొని మీకు ఉత్తరం రాస్తాలెండి" అని చెప్పాడు కృష్ణమూర్తి.

కృష్ణమూర్తి లోపల్లోపల "పిచ్చివాళ్లు కాకపోతే అలాటి అదృష్టమే వుంటే నాకు కాకుండా మీదాకా రానిస్తానా" అనుకున్నాడు.

లక్ష్మణరావుకి కాబోయే సంబంధాన్ని గురించి, అతనికి సంబంధించిన ప్రతివాళ్లూ తనని వివరాలడగడం కృష్ణమూర్తికి యాతనగానే వుంది.

లక్ష్మణరావు తండ్రి "నే వెళ్లి కనుక్కొస్తాను. మీ మావయ్య అడ్రసు ఇవ్వు నాయనా" అన్నాడు. ఇవ్వక తప్పలేదు గాని ఇచ్చింది తప్పు అడ్రసే! ఆయన తిరిగి తిరిగి వచ్చాడు, అసలు కృష్ణమూర్తి మేనమామ ఇల్లు కనుక్కోలేక. "బెజవాడలో నాకు పని వుందండీ. నే వెళ్లొస్తాను" అని ఓదార్చాడు కృష్ణమూర్తాయన్ని.

ఇక వ్యవహారం ఎటు చూచినా విషమంగానే వుంది. ఓ ఉత్తరం కృష్ణమూర్తి మేనమామ చేత వ్రాయబడ్డట్లు సృష్టించి బెజవాడలో వేయించాలి పోస్టులో. ఈ ఆలోచన తట్టగానే అలాగే కానిచ్చాడు కృష్ణమూర్తి.

ప్రియమైన మేనల్లునకు మీ మేనమామ రాఘవరావు దీవించి వ్రాయునదేమనగా—

నీవు ఉత్తర హిందూస్థానమునుండివచ్చిన మా మిత్రుని కుమార్తెను చేసుకొనుటకు ఎవరో ఉన్నారని వ్రాసినవుత్తరం నిన్ననే చూచాను. నేను కొద్దిపనిమీద బొంబాయి వెళ్లి నిన్ననే వచ్చాను.

వారినిగురించి ఫోటోకూడా కావలసినదని వ్రాశావు. వారికి ఈ ప్రాంతమునందు పాతిక ఎకరముల మాగాణి వుంది. వారి స్వగ్రామంలో ఏభై ఎకరాల పొలంవుంది. నాలుగు లక్షలవరకూ నిల్వగూడా వుంది. ఒక్కతే కూతురు. పుట్టుకలోనే కాలుజారాడు. కన్ను మెల్ల. చేయి వంకరతో పుట్టింది. మొన్న మొన్నటివరకూ ఎంత కట్నం ఇస్తామన్నా ఎవ్వరూ చేసుకోలేదు. కాని రెండునెలలకు పూర్వమే ఎవరో అటు ప్రాంతం వాళ్లే చేసుకున్నారట. వివాహానికి నేనూ వెళ్లాను పెళ్లి ఎంతో వైభవంగా జరిగింది. ఇంతే సంగతులు. ఉత్తరాలు రాస్తూ వుండవలెను.

ఇట్లు, రాఘవరావు.

ఈ ఉత్తరం బెజవాడ చేరాలి. దానికి ఎవర్నన్నా వినియోగించాలి! ఎవరైనా ఎరిగినవాళ్లు బెజవాడ వెళుతూవుంటే వాళ్ల కివ్వచ్చునని స్టేషన్ వేపు బయలుదేరాడు. స్టేషన్లోకి అప్పుడే బెజవాడ వెళ్లేబండి వచ్చివుంది. ప్రభాకరరావు సెకండుక్లాసు కంపార్టుమెంటులో కూర్చున్నాయనతో మాట్లాడుతున్నాడు క్రింద నిలబడి. కృష్ణమూర్తి వెళ్లేసరికి సంభాషణ పూర్తిచేసి అంత్య నమస్కారం ఒకటి విసురుతున్నాడు.

"హల్లో. ఎక్కడా కనిపించడంలేదే! కాలేజీకి సెలవు పెట్టావు!" అన్నాడు కృష్ణమూర్తి.

"ఆ! ఏదో వూరెళ్లానోయ్. పనిమీద వచ్చావే స్టేషన్కి."

అతిమూత్రవ్యాధి వారం రోజులలో నెమ్మదించును

మూత్రములో అధికముగా చక్కరపోవుట అతిమూత్రవ్యాధిఅంటారు.(Diabetes) ఇది యెంత ఉపద్రవకరమైన వ్యాధిఅంటే, దీని పాలబడినవారు ఆరోజు కారోజు మృత్యువుకు ఆసన్నమౌతుంటారు దినికి డాక్టర్లు ఇన్సులిన్ ఇన్జెక్షన్ మాత్రమే కనిపెట్టారు. వాటివల్ల వ్యాధి పూర్తిగా నయం కానేకాదు. ఇన్జెక్షన్ల గుణము వున్నంతకాలము మాత్రం చక్కెర తాత్కాలికంగా నిలిచిపోతుంది. ఈజబ్బు లక్షణములో ముఖ్యమైనవి దాహం, ఆకలి తరచుగా చక్కెరతో మూత్రము బయలు వెడలటము. దురద మొదలైనవి ఈ వ్యాధి ముదిరితే రాచపుండు, కురుపులు, కంటిపొర ఇతర చిక్కులు సంభవించును. వీనస్ ఛార్మ్ ఆధునిక శాస్త్రంలో అద్భుతమైన చికిత్స. దీన్ని వాడటం వల్ల వేనకు వేలమంది మృత్యుముఖంనుండి బయటపడ్డారు. దీన్ని వాడితే రెండవ లేక మూడవ రోజునుండే మూత్రములో చక్కెర తగ్గించి అత్యధికమూత్రము గూడ నివారిస్తుంది. మూడు రోజుల తరువాత మీకు బాగా తేలిక యిస్తుంది. దీనికి పత్యం లేదు. ఇన్జెక్షన్లు అవసరం లేదు. ఇంగ్లీషులో వివరములుగల కరపత్రానికి వ్రాయండి. ఉచితంగా పంపుతాము.

50 బిళ్లల బుడ్డి ఖరీదు రు 6-12-0 లు
ప్యాకింగు పోస్టేజి ఉచితము

వీనస్ రిసెర్చి లేబరేటరీ,
పోష్టుబాక్సు నం. 587. కలకత్తా (A. P. W)

చేయి జారిన లక్ష్మి

"పనిమీద వెళ్తోయ్. ఈ వుత్తరం బెజవాడ పోస్టులో పడాలి"

"ఏమన్నా ప్రేమలేఖా ఏం?"

"కాదులే. ఓ వ్యవహారం."

"ఇటివ్వు" అని తీసుకొని ఇందాక నమస్కారంచేసి వతనికి ఇచ్చివచ్చాడు, కృష్ణమూర్తి చూస్తూవుండగానే.

కృష్ణమూర్తి తనచే వ్రాయబడిన ఉత్తరంకోసం నిరీక్షిస్తున్నాడు. కాని రాలేదు! పరీక్షలయిపోయాయి. లక్ష్మణరావు "ఓ వారంరోజుల్లో మళ్ళీ వస్తానని" చెప్పి వాళ్ళ వూరెళ్ళాడు. లక్ష్మణరావు రాలేగుగాని - శుభలేఖమాత్రం వచ్చింది. అందుకే శుభలేఖను చూచి చప్పున నమ్మలేకపోయాడు కృష్ణమూర్తి.

అతనికి ఇదీ ఒకందుకు మంచిదిగానే వుంది తన భారం వదలిపోయింది అయినా ఒక సందేహం మాత్రం అలానే వుంది. లక్ష్మణరావు ఆదర్శం ఏం చేశాడు?" అని.

ఇక తప్పేటట్లు లేదని పెళ్ళికి బయలుదేరాడు. ముందుగా వెళ్ళి లక్ష్మణరావు వాళ్ళ తండ్రీ, తల్లితో ఆ గొడవలన్నీ పడడం ఇష్టంలేదు లగ్నానికి అందుకోవడానికే నిశ్చయించుకొని వస్తువు స్వగ్రామం గుంటూరు బయలుదేరాడు కృష్ణమూర్తి. బండి ఆలస్యంగా చేరింది. పెళ్ళివాళ్ల ఇల్లు బ్రహ్మాండంగా వుంది, లక్షాధికారి భవంతిలా! కృష్ణమూర్తి వెళ్ళేసరికి వరుడు లక్ష్మణరావుకి కన్యాదానం చేస్తున్నారు కాబోయే మామగారు లక్ష్మణరావు మిత్రుణ్ణి చూచి చిన్నగా నవ్వాడు

పెళ్ళికుమార్తెను చూచాడు కృష్ణమూర్తి. ఆశ్చర్యం తన అభూతకల్పిత సుందరే ప్రత్యక్షంగా కన్పిస్తోంది. కృష్ణమూర్తి స్వప్నంలోలాగా అన్నీ చూస్తూ నిలబడ్డాడు. ఆ ఇలూ, అవీ చూస్తే సామాన్య కుటుంబీకుల మల్లే లేరు ఓ కోటీశ్వరుడి వ్యవహారంలాగానేవుంది. వెళ్ళగానే తనకు ప్రత్యేకమైన ఆసనం ఒకటి చూపించి సత్కరించారు

"ఏమండీ - ఇలా వస్తారా ఒమాటు" ఎవరో తనని పిలిచారు. లైట్ల వెలుగులో ఆయన ముఖం స్పష్టంగా కనిపించింది. కృష్ణమూర్తి తెల్లముఖం వేశాడు. ఆరోజు రైల్లో కూర్చునివుండగా, తను కల్పించిన వుత్తరం బెజవాడల్లో వెయ్యడానికిచ్చింది ఆయనకే! మంత్రముగ్ధుడిలా లేచి ఆయన వెంట వెళ్లాడు. ఇంట్లోకి తీసికెళ్లి సోఫాలో కూర్చోపెట్టి "మీకోసం చాలాసేపట్నించీ చూస్తున్నాను. ఇంత ఆలస్యంగా వచ్చారేం?" అన్నారాయన.

కృష్ణమూర్తి మాటలు తడుముకున్నాడు. అతనిప్పుడు ఏ ప్రశ్నకీ సమాధానం చెప్పగలిగే స్థితిలో లేడు.

"మీ రారోజున ఉత్తరం పంపారు చూచారూ మీ స్నేహితుడితో, బెజవాడ పోస్టులో వెయ్యమని; అది పొరపాటున మర్చిపోయి గుంటూరు వచ్చేశాను. ఎలాగూ వెయ్యలేదుకదా అని చింపి చదివాను. దానిలో అచ్చు మా అమ్మాయివిషయం, అంతా మా విషయమేవుంది ఆమెకు ఎంతో కాలంనుంచీ పెళ్లి చెయ్యాలని చూస్తున్నాంగాని చదువుకున్న వాళ్ళెవ్వరూ చేసుకోలేదు" అంచేత ఈ వుత్తరం చూచి కవరుమీద లక్ష్మణరావు బి. ఎ, అని చూచి మీ కాలేజీనించి అతని తండ్రి అడ్రసు తెలుసుకొని మా అమ్మాయిని ఇస్తానని వ్రాశాను వారూ ఇష్టపడ్డారు. ఆ సంబంధమేదో అయిపోయిందని వ్రాసివుంది గాదాంట్లో! లక్ష్మణరావు పేర ముప్ఫై ఎకరాల భూమి రాశాను. ఇల్లరికమే పెట్టుకుందా మనుకుంటున్నాను నాకుమాత్రం ఎవరున్నారు చెప్పండి నా తదనంతరం అంతా అతనికే అవుతుంది. కొడుకైనా కూతురైనా మా అమ్మాయి ఒక్కతేగా! ఇదంతా మీ చలవే! ఆరోజున మీరా వుత్తరం నాచేతి కియ్యకపోతే అసలీనాడిలా జరిగేదిగాదు. మీకు ఎంతైనా ఋణపడివున్నాను. అన్నాడు.

కృష్ణమూర్తి లోపల "ఛ! ఛ! నావంటి బద్ధమ్మ ఎవ్వడూ లేడు చేతులారా లక్ష్మిని ఇంకొకరికి అప్పజెప్పా" ననుకొని ఆ భావాన్ని పైకి వ్యక్తీకరించకుండా వుండడానికి తన్నుకు చచ్చాడు. ★

రెండు మహానగరాలు

Tale of Two Cities

వెల: **3-0-0.**

ఆంధ్ర గ్రంథమాల,

కాలక్షేపం

(5-వ పేజీ తరువాయి)

యీశ్వరుడైన యోగి. కనుక, ప్రజారాజ్యాన్ని ప్రజలు నడిపిస్తే చాలదు. వోటర్ల జాబితాలు తయారుచేస్తే చాలదు. ఎలెక్టరల్ రోలుతో బాటు పెట్రోలు ఉంటేనేగాని మోటారుకారు నడవదు. అటువంటి ప్రజారాజ్యానికి ధర్మం అనేది పెట్రోలు. ఈ ధర్మాన్ని ఉపదేశించిన బుద్ధునివంటి మహాయోగి వెలసినప్పుడు, అశోకుడు యుద్ధంచేయనని శపథం చేశాడు. "న ధర్మం గచ్ఛామి" అన్నాడు. ప్రజల్లో ప్రబోధం కలిగించేవాడు యోగి. ప్రజారాజ్య ధర్మనిర్వహణలో యోగికి ఆధిపత్యం ఉంటేనే ప్రభుత్వానికి ఆధిపత్యం ఉంటుంది ప్రజారాజ్యం అంటే, "*Government of the people, by the people, for the people*" ప్రజలయొక్క, ప్రజలచేత, ప్రజలకొరకు వెలసిన ప్రభుత్వమే ప్రజాప్రభుత్వం అని అమెరికాలో నూత్రీకరించారు. కాని, భారతదేశంలో ప్రజారాజ్యం అంటే, "ధర్మమార్గంలో ప్రజలయొక్క ప్రజలచేత ప్రజలకొరకు వెలసిన ప్రభుత్వమే" అని అన్వయించి నిర్వచించారు. పరీక్షిత్తువంటి మహారాజును శమీకుడనే ముని శపించాడు. యోగులకూ మునులకూ రాజులు గజగజలాడినంత కాలము అది ప్రజారాజ్యమే అయింది. ప్రభువులను-అధర్మమార్గంలో ప్రవర్తించే ప్రభువులను-శపించి శాసించగల మహాయోగులకే యీ దేశం పట్టాభిషేకం చేసింది. 'కొల్లాయి గట్టితే నేమి? కోమటై పుట్టితే నేమి?" అటువంటి మహాత్మునకే అధికారపీఠం యిచ్చింది భారతదేశం. "మహాత్ముడు సాధించేది గోచీ స్వరాజ్యం" అని హేళనచేసినవారు కూడా మనదేశంలోనే ఆంగ్లమానస పుత్రులై వెలసినారు. కాని, ఒక్క విషయం గ్రహించాలి. గోచీ ధరించిన యోగులకే యీ జాతి జై! అంటుంది

కౌపీనంబును జీర్ణకంథయు, నపేక్షాశూన్య భైక్షంబు - గల యోగికి ప్రభుత్వాధికారం యిస్తుంది ధర్మ నిర్ణయాధికారం యిస్తుంది. "గోచీ స్వరాజ్యం" కౌపీముగల యోగికి లభిస్తుంది. అదే అసలైన సంపూర్ణ ఆత్మస్వాతంత్ర్యం. "గోచీస్వరాజ్య"మే అసలైన స్వరాజ్యం. అటువంటి యోగులదే మహారాజయోగం అని నమ్మినదేశానికి, ధర్మమార్గవియోగం ఉండదు. ★

Edited, Printed & Published by S. Sambhu Prasad at the Andhra Patrika Press, 7, Thambu Chetty St, Madras